# ఘటన

భాస్కర స్వర్ణాంబ

"అసలు, నేను అమ్మాయి పెళ్ళి చేయగలనా? అని, సందేహంగా వుంది" బాధగా అన్నాడు రాఘవయ్య.

"రాఘవా, ఎందుకలా బాధపడతావు? దేనికైనా, సమయం సందర్భం, కలిసిరావాలి. దైవ సంకల్పం లేనిదే ఏదీ జరగదు–" అన్నాడు మూర్తి.

"చూస్తే అలాగే వుంది. ఎన్నెన్ని సంబంధాలు చూశాను? ఉన్న ఒక్క పిల్లకు పెళ్ళి చేయలేక పోతున్నాడని అందరూ ఎగతాళి చేస్తున్నారు. ఎందుకో ఏదీకుదరడంలేదు" రాఘవయ్య మాటల్లో దిగులు గూడు కట్టుకొని వుంది.

"మీరన్నా చెప్పండి అన్నగారూ! రాత్రింబగళ్ళు పిల్ల పెళ్ళి గూర్చిన దిగులుతో క్రుంగిపోతున్నారీయన. మన చేతుల్లో ఏముంది చెప్పండి? అంతా దైవకృప ఆయన తలుచుకుంటే నిమిషంలో అన్నీ సమకూరుతాయి." రుక్మిణి మాటలు ఒప్పుకుంటూ తలూపాడు మూర్తి.

ఎవరెన్ని చెప్పినా రాఘవయ్య దిగులు తీరేలా లేదు. ఆయన, వున్న ఒక్క కూతురి పెళ్ళి ఎప్పుడు చేస్తానా అని ఆలోచిస్తుంటాడు.

ఎన్నెన్ని సంబంధాలు చూసినా, జాతకాలు కుదరక, కట్నం చాలక – ఏదో వంకతో తిరిగిపోతున్నాయి. అక్కడికీ తనశక్తికి మించి ఖర్చు పెట్టాలని నిర్ణయించుకున్నాడు రాఘవయ్య.

అవాళా అంతే....

సుశీలను చూడటానికి ఒక అబ్బాయి వచ్చాడు. అతనితో పాటు అతని తల్లీ తండ్రీ వున్నారు. రాఘవయ్య స్నేహితుడు ఈశ్వరరావు మధ్యవర్తి.

పరిచయాలయ్యాక, "మీ కెంతమంది పిల్లలు?" అని రుక్మిణమ్మను ప్రశ్నించింది పెళ్ళికొడుకు తల్లి.

"ఒక్క కూతురేనండీ" అంది రుక్మిణి.

"అంటే, ఈ అమ్మాయికి అన్న, తమ్ముడు, అక్క, చెల్లెలు ఎవరూ లేరన్నమాట, అన్నది ఏదోగా ఆమె.

దాంతో అర్థమైపోయింది రాఘవయ్యకు ఇది కుదిరే సంబంధంకాదని.

"పిల్ల ఒక్కతె ఒంటిపిల్లి రాకాసిలా. ఇదేం సంబంధం?" అని తిరస్కరించారు ఇదివరకు వచ్చిన వాళ్ళు. ఇదే అలాగేనని తెలిసిపోయింది. వాళ్ళు ఏమీ చెప్పకుండా, 'మళ్ళీ కలుద్దాం, అంటూ సెలవు పుచ్చుకున్నారు.

రుక్మిణికి కళ్ళనీళ్ళ పర్యంతమైంది. ఇదేం చాదస్తం? ఒకతే అమ్మాయి అయితేనేం,? అందులో ఏం తప్పుందో ఆమెకు అర్థంకాలేదు.

తర్వాత ఈశ్వరరావు విషయం బయటపెట్టాడు. వాళ్ళకు మంచి లక్షణంకాదట! అమ్మాయికి తోబుట్టువులుంటే సలక్షణంగా బాగుంటుందట!! ఇదే సారాంశం.

ఇన్నాళ్ళూ లేని దిగులు ఇవాళ రుక్మిణికి పట్టుకుంది. సుశీల పెళ్ళి చేయలేమేమో అని.... ఇదివరకు భర్తకు ధైర్యం చెప్పేది తను.


కానీ ఇలా, నలభై, యాభై సంబంధాలు చూశాక ఇప్పుడు ఎందుకో నీరుగారి పోతోంది ఆమె మనసు. ఇలాగే కాలం గడుస్తూపోతే, సుశీల వయస్సు పైబడితే?... ఈ ఆలోచన రాగానే రుక్మిణికి గుండెల్లో పన్నని నొప్పి బయలుదేరింది.

* * *

ఆరోజు ఆదివారం. రాఘవయ్య ఇంట్లోలేడు. కాలింగ్ బెల్ విని పత్రిక చదువుకుంటున్న సుశీల లేచి వెళ్ళి తలుపు తీసింది.

ఎవరో కారులో వచ్చినట్టున్నారు. బహుశ కొండకు వెళ్ళివస్తున్నట్టుంది. చిన్న బోడిగుండ్లు మూడున్నాయి. పెదవాళ్ళు ఇద్దరు బోడి తలల వాళ్ళు కనిపించారు. అందులో ఒకతను సుశీలను చూసి, "మంచినీళ్ళిస్తారాండీ?" అని అడిగాడు. వాళ్ళు కొండనుండి వస్తున్నారట. కారు ట్రబులిచ్చిందట!

సుశీల 'లోపలికిరండి' అని ఆహ్వానించింది రుక్మిణి 'ఎవరే' అంటూ వచ్చి చూచింది. రాత్రి సమయం. అసలే రోజులు బాగా లేవు. అందరూ ఘరానా వాళ్ళలాగే వుంటారు. దొంగలను కనిపెట్టడం కష్టం – అనుకుంటూ అనుమానిస్తూ వాళ్ళను హాల్లోకి రానివ్వకుండా. వరండాలోనే కుర్చీలు తెచ్చివేసి









# ఆంధ్రపత్రిక సంస్థ నుంచి మరో ఆణిముత్యం
## నవ వనితా సచిత్ర పక్షపత్రిక

- ★ అభ్యుదయానికి మనో వికాసానికి, లలితమైన వినోదానికి దర్పణాలైన వ్యాసాలు, చర్చలు.
- ★ కాలక్షేపానికి రకరకాల హాబీలు, గృహాలంకరణలు తెలిపే శీర్షికలు.
- ★ బొమ్మల కథలు, కమ్మని కథలు వాటికి తీరైన బొమ్మలు.
- ★ ఒక పూర్తి నవల + 2 సీరియల్స్.
- ★ పొదుపుకు, సదుపాయానికి అవసరమైన చిట్కాలు, రకరకాల వంటలు: వంటలకి ఉత్తరాలకి కూడా ... రాశిఫలం గేయాలు, కవితలు, డిజైనులు, అల్లికలు, బహుమతులు అన్నీ రంగులు హంగులు కలబోసిన అందమైన హరివిల్లు! సచిత్ర పత్రిక వెల : 2·50
- ★ ఆధునిక మహిళల ఏకైక పక్షపత్రిక. అందరూ చదువతగిన

వివరాలకు :

'కలువబాల', కేరాఫ్ ఆంధ్రపత్రిక, గాంధీనగరం, విజయవాడ - 3.





విడిప్రతి వెల : రు. 2.50

చందా వివరాలు

| | పోస్టుద్వారా | ఏజెంటుద్వారా |
|---|---|---|
| 3 మాసాలకు | రు. 15-90 | 15-00 |
| 6 మాసాలకు | రు. 31-80 | 30-00 |
| ఏడాదికి | రు. 50-00 | 50-00 |



# ఈ 'వేమన' పద్యాలు




కూర్చోమంది. ఎందుకైనా మంచిదని బీరువా తాళాలు దాచింది.

సుశీల ఇచ్చిన చల్లని నీళ్ళు త్రాగి "అబ్బ ఇప్పుడు ప్రాణం తెరిపిన పడింది" అన్నది అందులో ఒకావిడ. ముఖంమీద చల్లని నీరు చిలకరించుకుంటూ.

వాళ్ళు మద్రాసునుండి తిరుపతికి వచ్చారు పిల్లలకు మొక్కుబళ్ళు తీర్చుకోవడానికి పక్కవీధిలో వెళ్ళి నీళ్ళడిగితే వాళ్ళు తలుపుకూడా తియ్యలేదట!

"అవునండీ, ఈ మధ్య చాలా దొంగతనాలు జరుగుతున్నాయి. అంచేత తలుపులు తాళాలు వేసేస్తున్నారు రాత్రింబగళ్ళు" అన్నది రుక్మిణి.

పసిబిడ్డ గుక్కపట్టి ఏడుస్తోంటే ఫానుక్రింద చాపవేసి పడుకోబెట్టింది సుశీల.

## ఘటన

వేణ్ణీళ్ళు పెట్టి గ్లూకోజ్ కలిపి ఇచ్చింది. పాలు వెచ్చబెట్టి చక్కెర కలిపి ఇచ్చింది. రుక్మిణికి, రాఘవయ్య ఇంట్లోలేడని భయంగానే వున్నా, మనుషులు మంచివాళ్ళలాగానే కనిపిస్తున్నారు, దొంగలుకారని నిర్ధారణకు వచ్చింది.

ఈలోగా కారు రిపేరు చేసుకుని, కృతజ్ఞతలు తెలుపుతూ వాళ్ళు వెళ్ళిపోయారు. మరుసటిదినం పేపర్లో వచ్చిన వార్త విని, ఉలికి పడింది రుక్మిణి.

తిరుత్తణిలో, ఇలాగే, ఎవరో కారులో వచ్చి, ఇంటి యజమానిని చంపి ఇంట్లో వున్నదంతా దోచుకు పోయారట!

అది చూచి రాఘవయ్య బాగా కేకలేశాడు, 'ఎవరినంటే వాళ్ళను, అలా ఇంట్లోకి రానిస్తారు?' అంటూ--

* * *

అవాళ పోస్ట్‌మాన్ ఉత్తరం ఇవ్వగానే, అంతకు నాలుగు రోజుల క్రితం సుశీలను చూచి వెళ్ళిన వాళ్ళు 'సారి, జాతకాలు కలవలేదు-" అంటూ వ్రాసిన ఉత్తరమే అని యధాలాపంగా చింపాడు రాఘవయ్య. చదివాడు. ఒక్కక్షణం అర్థం కాలేదు. ఆనందంతో గుండె ఆగిపోతుందనిపించింది.

రుక్మిణిని పిలిచి ఉత్తరం చదివాడు.

"అయ్యా, రాఘవయ్యగారూ!

ఒకరోజు రాత్రివేళ, మీ ఇంటికి వచ్చి, మీ ఆతిథ్యం స్వీకరించాం. దానికి కృతజ్ఞత. మీ కనిపించవచ్చు. మంచినీళ్ళకు ఇంత పెద్ద కృతజ్ఞత ఎందుకని? సామాన్యంగా, పెళ్ళిచూపులంటే, అంతకు ముందు మెక్కి వచ్చిన వారికి బలవంతంచేసి స్వీట్లు వగైరా పెట్టడం, వాళ్ళు వాటిని వృధాచేయడం... ఇలాగా వుంటాయి. కానీ, మేము ఆరోజు కొండనుండి వచ్చాం. చల్లని నీళ్ళకోసం తపించి పోయాం. ఇంకొక పది నిముషాల్లో హోటల్‌కు వెళ్ళిపోయే వాళ్ళం. కానీ కారు ట్రబులిచ్చింది. అది ఎందుకు కదలలేదో ఇప్పుడర్థమైంది. మా తమ్ముడికి కాబోయే భార్య అక్కడుందని దానికెలా తెలిసిందో మరి? మీ ఇంటికి రావడం, మీ అమ్మాయిని చూడటం, ఎవర్ని మెచ్చుకొని మా తమ్ముడు మీ అమ్మాయిని చూడగానే ముగ్ధుడవడం... అంతా విచిత్రంగా జరిగిపోయింది. ఆమె సౌజన్యం మమ్మల్ని ఆకట్టుకుంది. మీ కభ్యంతరం లేకపోతే మీ అమ్మాయిని మా తమ్ముడికిచ్చి వివాహం చేయండి. మా వివరాలు మీకు మూర్తిగారు చెబుతారు. వాస్తవానికి మీ అమ్మాయిని చూడటానికి బహుశా మేము వచ్చే నెలలో తిరుపతికి వచ్చేవారం. కానీ అకస్మాత్తుగా ఇలా ఆ ఏడు కొండలవాడు కుదిర్చిన పెళ్ళి చూపులతో సంబంధం కుదరటం మాకు ఆనందదాయకం. మీ అంగికారంతో త్వరలోనే మీనుండి ఉత్తరం ఆశిస్తున్నాను. భవదీయుడు.

కె. వెంకటేశ్వరావు

విషయం తెలిసిన రుక్మిణి ఆనందానికి అవధులులేవు.

"ఎంత విచిత్రంగా వుంది కథలాగా? ఇంత అకస్మాత్తుగా కుదురుతుందని అనుకున్నామా?వెంటనే మూర్తిగారింటికి వెళ్ళి ఆయనతో విషయమంతా చెప్పండి-" అంటూ తొందర చేసింది. అప్పుడే మూర్తి అక్కడికి వచ్చాడు. ఆయన చేతిలోనూ ఉత్తరం వుంది. వెంకటేశ్వరరావు కుటుంబాన్ని గూర్చిన వివరాలన్నీ చెప్పాడు.

"చూశావా రాఘవయ్యా! ఆరోజు సుశీలను కేకలేశావా? ఎవరో అపరిచితులువస్తే ఇంట్లోకి ఎందుకు రానిచ్చావు. దొంగలేమో? అని. ఇప్పుడు చూడు" అన్నాడు మూర్తి మరి; నాకేం తెలుసు? ఆ వచ్చినవాడు మా అమ్మాయి మనసు దొంగలించాడని-" ఆనందంగా చిన్నపిల్లవాడిలా నవ్వుతూ మాట్లాడుతున్న రాఘవయ్యను చూచి ఫోటోలో వున్న ఏడుకొండలవాడు నవ్వేడు. □